అగ్ని ప్రమాదాలు.. ఇలా నివారిద్దాం

- వేసవిలోనే ఎక్కువగా సంభవించే అవకాశాలు
- ముందస్తు జాగ్రత్తలతో తగ్గనున్న నష్టం తీవ్రత
- అవగాహనతో ప్రమాదాల నివారణ సాధ్యం



భీమవరం గునుపూడిలోని అగ్నిమాపక శాఖ కార్యాలయం

భీమవరం అర్బన్: రోజురోజుకు వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు సూచి స్తున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్నారు. అగ్ని ప్రమాదాలను ముందే పసిగట్టి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ధన, వస్తు, ప్రాణనష్టాన్ని నివా రించవచ్చంటున్నారు. ఒకవేళ ప్రమాదం సంభవిం చినా తక్షణం మంటలను అదుపులోకి తీసుకువచ్చేం దుకు అవసరమైన పరికరాలు, వాహనాలను భీమవరం అగ్నిమాపక శాఖకు అందుబాటులో ఉం డగా, సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నారు.

ఫైర్‌స్టేషన్‌లో వాహనం

భీమవరం గునుపూడిలో అగ్నిమాపక శాఖ కార్యా లయం పరిధిలో వీరవాసరం, పాలకోడేరు, భీమ వరం మండలం, భీమవరం మునిసిపాల్టీ, కాళ్ల, ఉం డి, ఆకివీడు మండలాల్లో ఒక్కొక్క ఫైర్ స్టేషన్‌కు అగ్నిమాపక వాహనాలు ఉన్నాయి. ప్రస్తుతం భీమ వరం అగ్నిమాపక శాఖలో 4,500 లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాహనం, ఐరుకు వీధుల్లో ప్రమాదాలు తలెత్తితే వెళ్లడానికి 300 లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన మొబైల్ వాహనం, అపార్ట్‌మెం ట్లలో గ్యాస్ లీకేజీ ప్రమాదం జరిగితే బుల్లెట్ వాహనం అందుబాటులో ఉన్నాయి.

ముందే నీటితో సిద్ధం

చుట్టుపక్కల పెద్ద చెరువుల్లో, మునిసిపాల్టీ నీటిని ముందే అగ్నిమాపక వాహనాల్లో నింపి సిద్ధంగా ఉంచుతామని, ప్రమాదంపై సమాచారం అందగానే వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి మంటలు వ్యాపించ కుండా నివారిస్తామని భీమవరం అగ్నిమాపక శాఖ అధికారి సూర్యప్రకాశరావు చెబుతున్నారు.ప్ర మాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు.

నివారణకు తీసుకోవాల్సిన చర్యలివే..

- ఇళ్లలో విద్యుత్ లూజ్ వైరింగ్‌లు (అతుకులు) ఉం డరాదు, అలా ఉంటే షార్ట్ సర్క్యూట్ అయ్యి అగ్ని ప్రమాదం సంభవిచవచ్చు
- ప్లగ్ బోర్డులు, శ్లాబులలో వైరింగ్‌లను సర్టిఫైడ్ వైరింగ్ కాంట్రాక్టర్ నిర్దేశించినట్లుగానే వేసుకోవాలి, ఓవర్ లోడింగ్ వెళ్లే వైర్లు వేయకూడదు.
- ఇంటికి వైరింగ్ చేసేటప్పుడు నాణ్యమైన విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలి. లేకపోతే వైర్లు విద్యుత్ వేడి తీవ్రత ఎక్కువై అగ్ని పుట్టి ప్రమాదాలు జరుగుతాయి.
- పిల్లలకు అందుబాటులో కిరోసిన్, అగ్గిపెట్టెలు ఉంచరాదు. తెలియక వీరు అగ్గి పెడితే ప్రమాదాలు జరగవచ్చు
- తాటాకు, గడ్డి, పూరిళ్లపై గాజు, అద్దాలు, అద్దం పెంకులు ఉంచరాదు. ఇవి ఉంటే సూర్యకిరణాలు వీటిపై పడి అగ్ని ప్రమాదం జరగవచ్చు.
- ఎప్పుడు ఇంటిలో అందుబాటులో 200 లీటర్ల నీరు, రెండు బకెట్ల ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలి.
- వంట గదిలో వంట అయిపోగానే గ్యాస్ సిలిండ ర్‌కు ఉన్న రెగ్యులేటర్‌ను కట్టివేయాలి. అంతేకాకుం డా వంట చేసేటప్పుడు కాటన్ దుస్తులనే ధరించాలి.
- తాటాకు, గడ్డి, పూరిళ్లకు మధ్య 30 అడుగుల దూరం ఉండేటట్టు నిర్మించుకుంటే అగ్ని ప్రమా దాలను నివారించవచ్చు. అంతేకాకుండా ఇళ్ల వద్ద గడ్డివాములు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- పశువులకు రాత్రివేళల్లో దోమల నివారణకు మంటలు పెడుతున్నారు, వేసవిలో అటువంటి చేయకూడదు.

అవగాహన పెంచుతున్నాం



వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంచుతున్నాం. ఒకవేళ అగ్ని ప్రమాదం జరిగితే సమీపంలోని ఫైర్‌స్టేషన్ నుంచి వాహనా లను రప్పించి మంటలు వ్యాపించకుండా చర్యలు చేపడుతున్నాం. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే 08816–233299 ఫోన్ నంబర్‌కు సమా చారం ఇస్తే వెంటనే వచ్చి మంటలను అదుపు చేస్తాం.

– సూర్యప్రకాశరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, భీమవరం

పేదలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యం

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- మొగల్లులో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌కు శంకుస్థాపన



మొగల్లులో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పీవీఎల్

పాలకోడేరు: ఆరోగ్యశ్రీ, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మొగల్లులోని సచివాలయం–2 పరిధిలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లు అని, ఆ లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగి స్తున్నారని అన్నారు. గ్రామస్థాయిలో ప్రాథమిక వైద్య సేవలను మెరుగుపరచాలనే ఉద్దేశంతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. రూ.17.50 లక్షల వ్యయంతో ఈ భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఆగస్టు నెలాఖరుకల్లా భవన నిర్మాణ పూర్తయి వైద్య సేవలు అందుబా టులోకి వస్తాయన్నారు. ఇప్పటికే సచివాలయం–1 పరిధిలో భవన నిర్మాణం తుది దశకు చేరుకుం దన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగ వంతంగా జరుగుతున్నాయని, ప్రజలకు నిరంతరం సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కాటూరి శాంతకుమారి, పెన్మత్స వెంకటల క్ష్మి, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు (బాబు) పెన్మత్స నాగరాజు, మంతెన బాపిరాజు, ఉప సర్పంచ్ పెన్మత్స సీతారామరాజు, బలే చిట్టిబాబు, పైడు శివలింగేశ్వర రావు, జి.సత్యకృష్ణ, వీరమల్లు ఆశోక్, గోలి భూషణం , కోరుకొల్లు దాసు, కడిమి కుమార్, కొల్లాకాటి కొం డ, పంపన శ్రీను, మద్దుల మాళి, గొడవర్తి వెంక టేశ్వరరావు, సకినేటిపల్లి మాణిక్యాలరావు, కాంట్రా క్టర్ గొడవర్తి వాసు తదితరులు పాల్గొన్నారు.

చినమావుళ్లమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలి



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం 36వ వార్డు రామరాజు తోటలో వెంచేసియున్న శ్రీచినమా వుళ్ల అమ్మవారి 38 వార్షిక మహోత్సవ జాతరను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలన్నారు. అమ్మవారి వార్షిక జాతర మహో త్సవాలను ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా అమ్మవారి సేవా సమితి అధ్యక్షులు ఘనంగా ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. అమ్మవారి జాతరలో పలు కళాప్రదర్శనలు, టీమ్‌మార్, సన్నాయి వాయిద్యాలు, అసాదుల నృ త్యాలు భక్తులను అలరిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎస్ రాజు, గాదిరాజు తాతారా జు, మావూరి సుందరరావు, చింతాడ శ్రీను, అమ్మవారి సేవా సమితి అధ్యక్షులు రామాయణం రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రేపూరి గోగురాజు, సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అనుచిత పోస్టులపై ఆగ్రహం



విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం, నాయకులు

వీరవాసరం: భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌పై అనుచిత వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడం అన్యాయమని వైఎస్సార్ సీపీ మండల కన్వీ నర్ గూడూరు ఓంకారం తీవ్రంగా ఖండించారు. వీర వాసరంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జన సైనికుడు బందారు మణికంఠ సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తూ దాడులకు పాల్పడుతుంటే చూస్తూ ఊరు కోమని హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్లో జనసేన నాయకుడు కోటికలపూడి గోవిందరావు బీసీలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారా దారుణం అన్నారు. బీసీలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనా రిటీల అధ్యర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తీవ్రంగా హెచ్చరించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ అధ్యర్యంలో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. ఫ్లెక్సీలు చింపి డం, అల్లర్లకు పూనుకోవడం, దాడులకు పురిగొల్పడం చేస్తున్న జన సైనికులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. సమావేశం లో వ్యవసాయ సలహా మండల చైర్మన్ గొలగాని సత్యనారాయణ, తోకలపూడి సర్పంచ్ వీరపల్లి శ్రీని వాసరావు, పాల లక్ష్మీ కుమారి, వీరపల్లి కనకమహాల క్ష్మి, బొను జోష్న దేవి, నూకల కనకారావు, వీరపల్లి రాధాకృష్ణ, డీడీసీ ప్రసాద్, మత్త కాశీవిశ్వేశ్వరరావు, గుబ్బల శ్రీనివాసరావు, బీసీ సంఘ నాయకులు వైఎ స్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

12 నుంచి అమ్మవార్ల ఆషాఢ మాస జాతర



అమ్మవార్ల ఆలయంలో సమావేశమైన దేవస్థానం కమిటీ సభ్యులు

వీరవాసరం: రాయకుదురులో వెంచేసి ఉన్న శ్రీమా వుళ్ళమ్మ, మహాలక్ష్మి, పోతురాజు స్వామివార్ల ఆషా ఢమాస జాతర మహోత్సవాలు ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తామని అమ్మవారి దేవ స్థానం కమిటీ చైర్మన్ మంతెన వరప్రసాద్ చెప్పారు. శ్రీ మావుళ్ళమ్మ మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. 12వ అమ్మవార్లను దేవాలయం నుంచి తీసుకువచ్చి పూరి గుడిసెలో పెట్టడం జరుగుతుంది. 16వ గుమ్మ గురుపు, 17వ మేళతాళాలతో బాణసంచా కాల్పుల మధ్య అమ్మవార్ల గరగోత్సవం, 18వ గ్రామం నుంచి అమ్మవార్లను ఆలయంలోనికి పునః ప్రవేశం జరుగుతుందని వివరించారు. ముందుగా శ్రీమావుళ్లమ్మ, మహాలక్ష్మి, పోతురాజు స్వామివా ర్లకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గద్దం భారతి, వెంకటేశ్వరరావు, గద్దం భాస్కరరావు, ఏలూరు సూర్యనారాయణ, పోలిశెట్టి శివస్వామి, మల్లుల ఏసుబాబు, కొరపాటి శ్రీని వాసు, ఏలూరి నాగరాజు కమిటీ సభ్యులు పాల్గొ న్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ప్రశాంతం

తాడేపల్లిగూడెం రూరల్ : ఐఐటీ–జేఈఈ అడ్వాన్స్ పరీక్ష మండలంలోని పెదతాడేపల్లి శ్రీవాసవి ఇంజ నీరింగ్ కళాశాలలో ఆదివారం ప్రశాంతంగా జరిగిం ది. 240 మంది అభ్యర్థులకుగాను 228 మంది పరీ క్షకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నా కర్‌రావు వివరించారు. పరీక్షలను సెంటర్ కోఆర్డినే టర్ నటరాజ్, సిస్టమ్స్ అడ్మిన్ కొల్లా సురేష్, టీసీఎస్ సంస్థ ప్రతినిధులు పర్యవేక్షించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

సాక్షి, భీమవరం: మున్సి పల్ కార్మికుల సమ స్యలు పరిష్కారం చేసే వరకు ఆందోళన ఆపేది లేదని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు అన్నారు. ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించిన ప్రచార యాత్రలో భాగంగా ఆదివారం భీమవరం చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మునిసిపల్ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని, కాంట్రాక్టు కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని, ఆప్కాస్ స్కీమ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు కుమార్, టీ నూకరాజు, ధనాల వెం కటరావు పాల్గొన్నారు.

గుంపర్రులో ఏరువాక పౌర్ణమి పూజలు

యలమంచిలి: జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా ఆదివారం గుంపర్రు గ్రామంలో రైతులు ఏరువాక పూజలు చేశారు. గుంపర్రు గ్రామంలోని వరిచేల్లో ఏరువాక పూజలు చేసి పశువులకు పుంగం పండి పెట్టారు. ఈ కార్యక్రమంలో రైతులు జుద్దు బదరీనారాయణ, రంగారావు, ఉలిసి సత్తిబాబు, ఉలిసి ఏసుబాబు, నాగులు, విష్ణుమూర్తి, పితాని కోటేశ్వరరావు, ఎం నరసింహులు తదిత రులు పాల్గొన్నారు.

నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన

నరసాపురం: స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహి స్తారని సబ్ కలెక్టర్ కార్యాలయ వర్గాలు ఆది వారం విలేకరులకు తెలిపాయి. ఉదయం 10.30 గంటల నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞప్తులను సబ్ కలెక్టర్ ఎం.సూ ర్యతేజ స్వీకరిస్తారు. డివిజన్ స్థాయి అధికా రులు అందుబాటులో ఉంటారని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు అందించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

నరసాపురం: పట్టణంలోని గోదావరి గట్టు అల్లూరి సత్యనారాయణ సాంస్కృతిక కేంద్రం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఇం దులో ఇద్దరు యువకులు ఉన్నట్టు టౌన్ ఎస్సై ప్రసాద్ తెలిపారు. గోదావరి గట్టు రోడ్డులో రేవులో వెనక్కి అనే వ్యక్తి ధరణీ లలిత, దీప్తి అనే ఇద్దరు యువతులను ఎక్కిం చుకుని పంటు రేవు వైపు వస్తుండగా, అల్లూరి కల్యాణ మండపం వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. వెంటనే వీరిని మెరుగైన వైద్యం కోసం భీమవరం తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు ఆపకుండా వెళ్లిపోయిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

సాక్షి, భీమవరం: డాక్టర్ వైఎస్సార్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం పుస్తక పఠనం, పుస్తక సమీక్ష నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏపీ శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వ ర్యంలో బాలలకు పర్యావరణ పరిరక్షణ అంశంపై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం పోటీలకు ఎం.రాజేంద్ర బాబు, వ్యాస రచన పోటీలకు రేపాక వెంకన్న బాబు జడ్జిలుగా వ్యవహరించారు. మట్టపూడి సత్యనారాయణ మాట్లాడుతూ మనిషి గంటకు పది గ్రాముల విష పూరిత ప్లాస్టిక్‌ను ఆహారంతో తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రతి రోజు 25 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు పర్యావరణంలోకి చేరుతున్నాయని, కావున ప్లాస్టిక్ వాడకం ఆపివేయాలని విద్యార్థులకు చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాస్, ఎస్. సుబ్రహ్మణ్యం, కరిగొట్ల గోపాలకృష్ణ, డి.రామనాగే శ్వరరావు, సీహెచ్ పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

రైస్ కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం

ఉండి: రైస్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీ వరకు కల్పించిందని, దీనిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఏడీ అప్పారావు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో రైస్ కార్డు నుంచి తొలగించబడిన వారు లేదా కొత్తగా కార్డులో నమోదు కావాల్సిన వారికి ప్రస్తుతం సచివాలయాల్లో పేర్ల నమోదు జరుగుతు న్నట్టు తెలిపారు. ముఖ్యంగా ఒంటరి వృద్ధులకు రైస్ కార్డు మంజూరు చేయనున్నారన్నారు. అలాగే రైస్ కార్డులో కొత్తగా పేరు చేర్చేవారి ఆధార్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్‌ను అందించాల్సి ఉంటుంద న్నారు. ఇంకా కార్డు, కార్డులోని వ్యక్తుల విభజ కొరకు ప్రస్తుతం అవకాశం ఉందన్నారు. కొత్త రైస్ కార్డు కొరకు ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. వివిధ కారణాల రీత్యా ఏడాదికి రెండు సార్లు మాత్రమే లభించే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

మధుర గాయకుడు ఎస్పీ బాలుకు నివాళి



బాలు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: మధుర గాయకుడు ఎస్పీ బాలసు బ్రహ్మణ్యం జయంతిని ఆదివారం స్థానిక అంకాల ఆకాడమీ ఆర్ట్స్ భవనంలో నిర్వహించారు. బాలు చిత్రపటానికి అకాడమీ కోశాధికారి గోపా సత్య నారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుగాంతం వరకు ఎస్పీ బాలు పాడిన పాటలు ఉంటాయ న్నారు. శోభనబాబు కల్చరల్ అసోసియేషన్ నాయ కుడు భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమ వరం చైతన్య భారతి నాటక పరిషత్ ఆధ్వర్యంలో బాలును సత్కరించారని, అందరినీ ఆప్యాయతగా పలకరించే బాలు ఆకస్మికంగా మరణించడం ఎం దరినీ కలచి వేసిందన్నారు. కార్యక్రమంలో ఉండప ల్లి రమేష్ నాయుడు, కె.శిరీష, పరిమి రామకృష్ణ, గ్రంధి మూర్తి, ఎండీ సరోజినీ, కొండ్ర శ్రీనివాస్, చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

ఘనంగా ధనకొండాలమ్మ జాతర



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

యలమంచిలి: అడవిపాలెం, మేడపాడు, పెనుమర్రు, కొంతేరు గ్రామాల సరిహద్దుల్లో వరి చేల మధ్యలో పాలకొల్లు నర్సేళలింగం పాలెంలో వెలసిన ధనకొండాలమ్మ అమ్మవారి జాతర ఆది వారం ఘనంగా నిర్వహించారు. బాణసంచా కాల్పులు, మంగళ వాయిద్యాల నడుమ గరగల నృ త్యాలతో అమ్మవారికి గ్రామోత్సవం చేశారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్ర మాలు భక్తులను అలరిస్తున్నాయి. జాతర సంద ర్భంగా అమ్మవారికి కుంభం పోశారు. అనంతరం ఊయల ఉత్సవం చేసి అమ్మవారి ఘటాలను ఆలయ ప్రవేశం చేయడంతో జాతర ముగిసింది. నాలుగు గ్రామాలకు చెందిన రైతులు ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతరలో నాలుగు గ్రామాలతోపాటు పరిసర గ్రామాలకు చెందిన పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దాతల సహ కారంతో జాతరకు వచ్చిన భక్తులందరికీ మాంసా హారంతో భోజనాలు ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలి

భీమవరం (ప్రకాశంచౌక్): సాధారణ వ్యాధులు, మహిళల ఆరోగ్య సమస్యలకు సం బంధించి ప్రతి రోజు సాయంత్రం మెంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ వైద్య సహాయ కేంద్రం (సుందరయ్య భవనం)లో వైద్య సేవలను అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వసుధ పౌండే షన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు ఆది వారం ఒక ప్రకటనలో కోరారు. అలాగే ప్రతి మంగళవారం ఉదయం గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి గుండె వైద్య నిపుణులు సేవలు అందిస్తారన్నారు. అవసరమైన వారికి ఈసీజీ, ఎకో వంటి పరీ క్షలు ఉచితంగా చేస్తారన్నారు. వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

నేడు కొవ్వాడ పుంతలో అభివృద్ధి పనుల ప్రారంభం

భీమవరం అర్బన్: మండలంలోని కొవ్వాడ పుంత గ్రామంలో సోమవారం మూడు అంత ర్గత సీసీ రోడ్లను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించనున్నారని వైఎస్సార్ సీపీ మం డల కన్వీనర్ తిరుమని ఏడుకొండలు ఆది వారం తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యక ర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆకివీడు ఎంపీడీవోగా వాణి



పీడీఓకు కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీఓ వాణి

ఆకివీడు: ఆకివీడు మండల పరిషత్ అధికారిగా కందుల వాణి ఆదివారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటివరకు ఈ స్థానంలో మండల పరిషత్ ఏవో ఎస్.శ్రీకర్ ఇన్‌చార్జిగా వ్యవ హరించారు. కాగా ఎంపీడీఓ కందుల వాణి ఆదివారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరా జును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

అలరించిన నృత్యప్రదర్శనలు



శిల్పారామంలో ప్రదర్శనలు ఇస్తున్న దామెర్ల కనక విజయలక్ష్మి శిష్యులు

నరసాపురం: తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ, రావిశ సంగీత నృత్య అకాడమీ సం యుక్తంగా హైదరాబాద్ శిల్పారామంలో నిర్వ హించిన నృత్య పోటీల్లో నరసాపురం శ్రీ నట రాజ నృత్య అకాడమీ విద్యార్థులు పాల్గొ న్నారు. అకాడమీ డైరెక్టర్, నాట్యాచారిణి ఆధ్వర్యంలో ఆమె శిష్యులు యామిని సర స్వతి, ఆనందిత, నేహ, సుమేధ, మానస, చరణి, దక్షిత, చరణ్య తదితరులు శనివారం ఇచ్చిన ప్రదర్శనలు ఆహూతులను అలరిం చాయి. కూచిపూడి నృత్యంతో అలరించిన విద్యార్థులను తెలంగాణా భాషా సాంస్కృ తికశాఖ అధికారులు, అతిథులు అభినందిం చారు. నిర్వాహకులు విద్యార్థులకు షీల్డులు, సర్టిఫికెట్లు అందించారు.

రహదారులపై చెత్త నిల్వలు లేకుండా చూడాలి



తణుకులో డ్రెయినేజీలోని వ్యర్థాలను పరిశీలి స్తున్న సబ్ కలెక్టర్ సూర్యతేజ

తణుకు అర్బన్: రహదారులపై చెత్త నిల్వలు లేకుండా అధికారులు కృషి చేయాలని నరసా పురం సబ్ కలెక్టర్, తణుకు మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ సూర్యతేజ అన్నారు. తణుకు మునిసిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాలను ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రహదారులపై ఉన్న చెత్తాచెదారాలు, డ్రెయినే జీల్లో పూడిక నిండి ఉండడాన్ని గుర్తించి వెం టనే శుభ్రపరచాలని మునిసిపల్ కమిషనర్ కేటీ సుధాకర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించారు. మళ్లీ ఆదే ప్రాంతాలపై తన పర్యవేక్షణ ఉంటుం దని వ్యర్థాలతోపాటు పూడికతీత పనులను పూర్తి చేయాలని సూచించారు.

మదన గోపాలునికి తీర్థపు బిందె సమర్పణ

అత్తిలి: బల్లిపాడులోని శ్రీమదన గోపా లస్వామి వారికి వెండి తీర్థపు బిందెను ఆదివారం భక్తులు సమర్పించారు. బల్లిపాడు, తణుకు మండలం దువ్వ గ్రామాలకు చెందిన సూర్యకుమారి నల్లజేమ సంపత కుమార్ ద్వారా కిలో వెండితో తయారు చేయించిన తీర్థపు బిందెను ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దిమమారి తాతా జీకి అందించారు. ఈ సందర్భంగా ఆలయం లో తీర్థపు బిందెకు సంప్రోక్షణా పూజలు శాస్త్రో క్తంగా నిర్వహించారు.